క్లుప్తంగా

చింతపట్లలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం



శిక్షణకు హాజరైన విద్యార్థులు, యువతతో సాబేర్

యాచారం: వేసవి సెలవులను పురస్కరించుకుని చింతపట్ల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండీ.సాబేర్ గురువారం వేసవి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో.. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకు శిక్షణ ఉంటుందని సాబేర్ తెలిపారు. చింతపట్ల గ్రామంతో పాటు ఆసక్తి కలిగిన చుట్టు పక్కల గ్రామాల యువతీయువకులు, విద్యార్థులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. చింతపట్ల నుంచి ఎంతోమంది యువత, విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. కాగా చింతపట్లలో సాబేర్ గత పదేళ్లుగా ఉచిత వాలీబాల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు.. గిరి, నరేష్, సుధాకార్, అరుణ్, పాండు, గ్రామస్తులు మధుకర్, చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి



ఆమనగల్లు: మల్లురవి, కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ సోని, నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ సోని కాంగ్రెస్ గూటికి చేరారు. గురువారం జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా.మల్లురవి సమక్షంలో కౌన్సిలర్ సోని జయరాంనాయక్ దంపతులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, కాంగ్రెస్ నాయకులు జంగయ్య, మైసయ్య, పురుషోత్తం, మల్లయ్య, షర్ఫుద్దీన్, జలాల్, విజయ్ రాథోడ్, చిన్న మైసయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య కోరారు. ఆమనగల్లు పట్టణంలో సీపీఎం ఎన్నికల ప్రచార కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. వెంకటయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా.మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీపీఎం ఏరియా కమిటీ నాయకులు చెన్నయ్య, మండల కార్యదర్శి శివశంకర్, నాయకులు పెంటయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా ఉండాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కేశవులు, జంగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య అన్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లురవిని గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు మల్లయ్య, మల్లేశ్, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు తండాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్‌తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బీక్యానాయక్, నర్సింహ, కోఆప్షన్ మెంబర్ జహంగీర్‌బాబా, నాయకులు ఉన్నారు.

ఉపాధి హామీ ఘనత కాంగ్రెస్‌దే

మంచాల: గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మంచాల మండలంలోని ఆరుట్లలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు బాషా, రమేష్, చంద్రయ్య, మాసయ్య, రమణారెడ్డి, రాములు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మంతన్‌గౌరెల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరవింద్‌నాయక్ ఓటర్లను కోరారు. గురువారం మంతన్‌గౌరెల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి చేతి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు యాదయ్య, అఖిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు నర్సింహ, నాయకులు బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని గెలిపించండి

బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

కడ్తాల్: బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ ఓటర్లను కోరారు. గురువారం మండల పరిధిలోని కానుగుబావితండా, రావిచేడ్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్, నాయకులు.. భీమన్, శ్రీను, కిషన్, మోతీలాల్, రమేశ్, మోహన్, శ్రీకాంత్, రతన్‌కుమార్, వినోద్, వంశీ తదితరులు ఉన్నారు.

క్యామను గెలిపిద్దాం

తుర్కయంజాల్: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి కోరారు. గురువారం ఆయన తొర్రూర్‌లో క్యామ కూతురు అరోణితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు యాదయ్య, ప్రభువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ కోరారు. ఆమనగల్లు మండలంలోని పలు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘు, శ్రీను, ప్రసాద్, రంజిత్, రవి, రమేశ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే కసిరెడ్డి



తలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్తులు నరేష్, పరశురాం కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెంకటాపూర్‌కు వెళ్లిన ఎమ్మెల్యే వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక ఎంపీ స్థానాలు సాధిస్తాం

- ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శంకర్‌నాయక్
- ముమ్మరంగా బీజేపీ నేతల ప్రచారం

కడ్తాల్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా అత్యధిక స్థానాలు సాధించి మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడం ఖాయమని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శంకర్‌నాయక్ జోస్యం చెప్పారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మద్దతుగా గురువారం మండల పరిధిలోని గానుగుమార్లతండా,కానుగుబావితండాలో ఆయన ప్రచారం నిర్వహించారు. గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు మునేశ్, రాజునాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు గిరియాదవ్, వెంకటేశ్, లక్ష్మణ్, జగన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆమనగల్లు మండలం మంగళపల్లిలో మండల బీజేపీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శ్రీశైలంయాదవ్, పుల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

భరత్ ప్రసాద్ ప్రజల మనిషి

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజల మనిషి అని ఆ పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. మండల పరిధిలోని చంద్రధనలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కుమార్, యాదయ్య, శ్రీశైలం, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం..

యాచారం: మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూర గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

పీసీసీ చేనేత విభాగం నాయకుడు శ్రీనివాస్

ఆమనగల్లు: చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పీసీసీ చేనేత విభాగం రాష్ట్ర నాయకుడు గంజి శ్రీనివాస్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి చేనేత కార్మికుల సమస్యలను తీసుకుపోయామని వాటి పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమానికి సంబంధించిన త్రిఫ్ట్ ఫండ్ పథకానికి నిధులు విడుదల చేసి బ్యాంకులో జమచేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో ఉన్న చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో చేనేత, మర మగ్గాలకు సిరిసిల్ల, ఇతర ప్రాంతాల్లో ఉన్న బకాయిల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. చేనేత కార్మికుల కోసం నేతన్న భరోసా పథకం అమల్లోకి తీసుకువచ్చే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. చేనేత కార్మికుల కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో పద్మశాలీయులు, చేనేత కార్మికులు అండగా నిలవాలని ఆయన కోరారు. పద్మశాలీ సంఘం నాయకులు కేశవులు, శ్రీనివాస్, ప్రసాద్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.